# మనం

మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

గురువారం | 23 | ఏప్రిల్ | 2026 | పేజీలు 6 | www.manamepaper.com






## డిపోకే పరిమితమైన బస్సులు

### తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు

**ప్రజలను దోచుకుంటున్న ప్రైవేటు వాహనాలు**

గజ్వేల్ ఏప్రిల్ 22 మనం న్యూస్ : ఆర్టీసీ సమ్మెతో బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. బుధవారం ఉదయం బయటకు రావలసిన బస్సులు రాకపోవడంతో సమ్మె ఉందని తెలియని కొంతమంది ప్రయాణికులు బస్టాండ్ల వద్ద ఎదురుచూపు కనిపించాయి. డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు టెంట్లు ఏర్పాటు చేసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తమ సానుకూలమైన

- మిగతా 2లో..

రాష్ట్రంలో జరుగుతున్న ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. సమ్మె పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించుకోవాలని, కార్మికులు తమ వినతులను సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేయాలే కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదు అన్నారు.

## శాంతియుతంగా సమ్మెను నిర్వహించుకోవాలి

**బస్సులు, ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేస్తే సహించేది లేదు**

**అలాంటి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు**

**చట్టానికి లోబడి నడుచుకోవాలి.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

సంగారెడ్డి ఏప్రిల్ 22 మనం న్యూస్ ప్రతినిధి: సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ మరియు రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా, ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి



- మిగతా 2లో..

## కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు హర్షణీయం

### కేసీఆర్, హరీశ్ రావులకు శుభాకాంక్షలు

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హర్షించారు. న్యాయస్థానంలో అంతిమంగా సత్యం, ధర్మమే గెలిచాయంటూ పార్టీ అధినేత కేసీఆర్ కి, మాజీ మంత్రి హరీశ్ రావు కి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు సత్యం, ధర్మం పక్షాన నిలిచింది.

2



## మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**తేర్పోల్, ఎదురుగుడెం గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ**

సంగారెడ్డి ఏప్రిల్ 22 మనం న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని టీజీ ఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిదిలోని తేర్పోల్, ఎదురుగూడెం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ రూ 10 లక్షల తో నిర్మంచే మహిళా

- మిగతా 2లో..

# మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

సమాఖ్య భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల కోసం ప్రత్యేకంగా సఃఓఏమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేసేందుకు డ్వాక్రా సంఘాల ద్వారా పావల వడ్డీకే రుణాలను అందించడం జరిగింద న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఇవే కాకుండా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు, మహిళల పేరుపైన నూతన రేషన్ కార్డులు, ప్రస్తుతం ఇల్లు లేని వారికి మహిళల పేరుమీదనే ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు ప్రభుత్వం విడతల వారీగా రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గత పాలకుల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదన్నారు. గత 10 సంవత్సరాల గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సర్పంచ్ సతీష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం గౌడ్, నర్సింలు, ప్రభుదాసు, అశోక్, గోపాల్ తో పాటు పంచాయతీ సభ్యులు, ఐకెపి వీఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డి



సంగారెడ్డి ఏప్రిల్ 22 మనం న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా చైతన్య రెడ్డి, ఐపిఎస్. బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చైతన్య రెడ్డి, ఐపిఎస్., 2022 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో కామారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని తెలిపారు.

# చలివేంద్రాలు బాటసారులకు ఎంతగానో ఉపయోగపడతాయి

### సిద్ధి బిక్షపతి

చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో బాటసారులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని కిరాణం వర్తక సంఘం అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధి బిక్షపతి అన్నారు. బుధవారం స్థానిక ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద కీర్తిశేషులు బుద్ధ మీనా జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు 400 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడమైనది. చలివేంద్ర నిర్వాహకులు అంతునూరి శివకుమార్, తోట బిక్షపతులు మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల వివిధ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు గజ్వేల్ పట్టణానికి రావడం జరుగుతుంది వారి దాహార్తిని తీర్చేయానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు దూబకుంట మైత్రములు,డాక్టర్ సుధాకర్, మరియాల లింగం దుపకుంట లచ్చయ్య,అమ్మిరి శెట్టి హరి కిషన్ , గంగా రమేష్, గంగిశెట్టి వెంకటేశం, గంగిశెట్టి ఉమేష్, కైలాస ప్రశాంత్, బచ్చు రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికులు శాంతియుతంగా సమ్మెను నిర్వహించుకోవాలి

మొదటి పేజీ తరువాయి

విధుల్లో చేరినా, వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ బస్సులు నడపడానికి అర్హత కలిగిన డ్రైవర్లు ముందుకు రావాలని సూచించారు. ఆసక్తి ఉన్న డ్రైవర్లు జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా, అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సులు మరియు ఇతర ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేసి సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందరూ చట్టానికి లోబడి వ్యవహరించాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, వదంతులు వ్యాప్తి చేసే వారిపై కూడా జిల్లా పోలీసు కార్యాలయం నుండి పర్యవేక్షణ కొనసాగుతోందని, అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమ్మెలో పాల్గొనే కార్మికులు మరియు ప్రజలు పరస్పర గౌరవంతో వ్యవహరించి, ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# జాయ్ స్కూల్ యాజమాన్యం మానవత్వం

### ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లు వితరణ

ఐడిఏ బొల్లారం, ఏప్రిల్ 22, (మనం న్యూస్) : బొల్లారంలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం తమ మానవత్వాన్ని మరోసారి చాటుకుంది.బొల్లారం లోని ప్రాథమిక పాఠశాలకు ఐదు కంప్యూటర్లను జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మెన్ ప్రసాద్ రెడ్డి,డైరెక్టర్ సతీష్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ స్మిత భోగరాజు ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాక్షాయణి, హెడ్మాస్టర్ బి .సునంద, సహ ఉపాధ్యాయులు జి. విజయ, ఆర్ జ్యోతిరాణి,బి. ఝాన్సీరాణి, లక్ష్మీ ప్రసన్న, లీలా, బాల్ నర్సింహా రెడ్డి, నాగదేవి, నరేందర్ లు బృందం పాల్గొన్నారు.



# కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు హర్షణీయం

సంగారెడ్డి ఏప్రిల్ 22 మనం న్యూస్ ప్రతినిధి :ఇది బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ రైతాంగానికి దక్కిన నైతిక విజయం. తెలంగాణ జలప్రదాత కేసీఆర్ కి, ప్రాజెక్టు నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ మంత్రి హరీశ్ రావు కి నా ప్రత్యేక శుభాకాంక్షలు. కేవలం రాజకీయ కక్షసాధింపుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఘోష్ కమిషన్ వ్యాఖ్యలు చెల్లవని కోర్టు తేల్చిచెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించి సాగించిన విచారణ కేవలం రాజకీయ డ్రామా అని స్పష్టమైంది. కేవలం రెండు పిల్లర్లకు చిన్న రిపేర్లు చేస్తే సరిపోయే దానికి.. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని, అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన దుష్ప్రచారం, రాజకీయ కుట్రలు ఈ తీర్పుతో ప్రజల ముందు బట్టబయలయ్యాయి. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కాళేశ్వరం తెలంగాణకు ప్రాణేశ్వరమే. కేసీఆర్ అద్భుత సృష్టిని, కేసీఆర్ కష్టాన్ని మసిపూసి మారేడుకాయ చేయాలని చూసిన కాంగ్రెస్ నాయకులకు హైకోర్టు తీర్పుతోనైనా జ్ఞానోదయం కావాలి. హైకోర్టు తీర్పు తర్వాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరవాలి. ఇకనైనా ఈ కక్షసాధింపులు, రాజకీయ డ్రామాలు కట్టిపెట్టి.. వెంటనే ఆ పిల్లర్లకు మరమ్మతులు పూర్తి చేసి తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాలి.

# గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించాలి

**అద్దె భవనంలో విద్యార్థినిలు ఇబ్బందులు**

**హామీలు నిలబెట్టుకోకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరిక**



(మనం న్యూస్) అక్కన్నపేట ఏప్రిల్ 22 : అక్కన్నపేట మండల కేంద్రంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు శాశ్వత భవనాన్ని వెంటనే నిర్మించాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్ డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో పాఠశాలకు శంకుస్థాపన చేసి భూమి కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు అక్కన్నపేటలో పాఠశాలను ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ప్రస్తుతం ఈ పాఠశాలను హుస్నాబాద్‌లో అద్దె భవనంలో నిర్వహించడం ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గిరిజనుల ఓట్లతో గెలిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ గిరిజనులను విస్మరించారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యా రని ఆరోపించారు. ప్రభుత్వానికి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా, గిరిజన బాలికల కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం అద్దె భవనంలో సరైన వసతులు లేక విద్యార్థినిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, ఇకనైనా స్థానిక మంత్రి స్పందించి అక్కన్నపేటలో శాశ్వత భవన నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీజేపీ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్, ఉప సర్పంచ్ అర్జున్ నాయక్, అక్కన్నపేట మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు లావుడియా రైనా నాయక్, అంగోతు రాకేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# డిపోకే పరిమితమైన బస్సులు

మొదటి పేజీ తరువాయి

డిమాండ్లను వెంటనే పరిష్కరించి ప్రయాణములకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చూడాలని ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ఉద్యోగులకు కూడా ఈ ఇబ్బంది కొట్టొచ్చినట్టు కనిపించింది అలాగే విద్యార్థులకు కూడా తీవ్ర ఇబ్బంది కలిగింది దీనితో వారు ఇతర ప్రత్యమ్నాయాలను చూసుకున్నారు . ఇదే అదనుగా భావించిన ప్రైవేటు వాహనదారులు ప్రయాణికుల నుండి భారీ స్థాయిలో నగదును వసూలు చేస్తున్నట్లు సమాచారం అందింది.

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

**గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్సు డిపో వద్ద సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం**



గజ్వేల్ ఏప్రిల్ 22 మనం న్యూస్ : ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కారం చేయాలని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్సు డిపో వద్ద బుధవారం ఉదయం నుండి సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ బందుకు సంపూర్ణ మద్దతును తెలపడం జరుగుతుందని, గత ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేయడం, వేతన సవరణ చేయడం, రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇస్తామని చెప్పి ఆర్టీసీ కార్మికులను మోసం చేశారని ఆరోపించారు.అబద్దాల పునాదుల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను పూర్తిస్థాయిలో మోసం చేశారని ఈరోజు ఆర్టీసీ బందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు బందు పాటించడం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పూర్తిగా వైఫల్యమే నని ఎండగట్టారు. ఈరోజు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న బందుకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపి వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాదాసు శ్రీనివాస్, బొగ్గుల సురేష్, స్వామి చారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మన్ సన్ పల్లి గ్రామంలో “ఆరైవ్ అలైవ్ “

**గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన**

**గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

మనం న్యూస్ కొండాపూర్ 22 : మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామంలో బుధవారం “ఆరైవ్ అలైవ్” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.,సోమేశ్వరి, సర్పంచ్ రాంచేందర్ రెడ్డి గ్రామ పెద్దల సమక్షంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలను వివరించి, హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు. అలాగే, ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, వాహనదారులు పాల్గొని,ట్రాఫిక్ భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని గ్రామ సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఉప సర్పంచ్ శివ శంకర్, వార్డ్ మెంబర్లు, పాఠశాల టీచర్లు డ్వాక్రా మహిళ సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి పరామర్శ

ఐడిఏ బొల్లారం,ఏప్రిల్.22(మనం న్యూస్) : హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పటాన్ చెరువు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి ని పరామర్శించి ,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో బాత్రూం నుండి వచ్చే సమయంలో కాలుజారి పడటం మూలంగా స్వల్ప గాయంతో చికిత్స కోసం ఆసుపత్రిలో చేరారు .ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు .ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు గద్దె నర్సింహా .పులిగిల్ల ప్రకాష్ చారీ .గుమ్మడిదల మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి .గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ .కౌన్సిలర్ మల్లేష్ .ఆకుల నవీన్ గారు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడు ఎలీషా సేవలు మరువలేనివి

**తహసీల్దార్ నామాల కిష్టయ్య**



చౌటకూర్ ఏప్రిల్ 22 (మనం న్యూస్) : చౌటకూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎలీషా సేవలు మరువలేనివని ఎం ఈవో అనురాధ అన్నారు. ఉపాధ్యాయుడు ఎలీషా మే 31వ తేదీన పదవీ విరమణ పొందనున్నారు. ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన దృష్ట్యా బుధవారం పాఠశాల ఆవరణలో పదవీ విరమణ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. పదవీ విరమణ పొందిన ఎలీషా దంపతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఇన్చార్జి ఎంఈవో అనురాధ పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరిం చారు. ఈ వీడ్కోలు సమావేశానికి తహసీల్దార్ నామాల కిష్టయ్య ముఖ్యఅతిథిగా హాజరై చిన్నతనంలో ఉ పాధ్యాయుడిగా నియమితులైన 35 ఏళ్లకు పైబడి సేవలందించిన ఎలీషా అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దారని గుర్తు చేశారు. తన ప్రతిభా పాటవాలతో ఎందరికో ఆదర్శప్రాయుడుగా నిలిచిన ఎలీషా శేష జీవితం ఆనందంగా గడువాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ప్రభాకర్, పీఆర్టీయూ టీస్ మండల అధ్యక్షుడు సీ.మోహన్రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు ఫుడ్ ఫెస్టివల్

ఐడిఏ బొల్లారం, ఏప్రిల్.22,(మనం న్యూస్) : బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సృజనాత్మకత శక్తిని పెంపొందించడానికి ఆహార అభిరుచులను వెలికి తీయడంలో ఫుడ్ ఫెస్టివల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి, రుచికరమైన వంటకాలను ప్రదర్శించారు. ఈ ఫెస్టివల్ ద్వారా విద్యార్థుల్లో స్వయం ప్రతిభ, బాధ్యత భావం మరియు వ్యాపార దృక్పథం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్లు సింహాచలం, మహిపాల్ రెడ్డి, స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, బొల్లారం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ప్రభుకుమార్, సెయింట్ జాన్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ నరేష్ రెడ్డి

నంగునూర్ ఏప్రిల్ 22 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం రోజు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు, చిన్నారులు అంగన్వాడి కేంద్రం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడి కేంద్రానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జాపా లత, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ మర్చంట్ నేవీకి రామ్ చరణ్ ఎంపిక



పుల్కల్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) ఇండియన్ మర్చంట్ నేవీకి పుల్కల్ మండల కేంద్రానికి చెందిన యువకుడు లస్కరి రామ్ చరణ్ ఎంపికయ్యాడు. రుక్మాపూర్ చొప్పదండి మండల్ కరీంనగర్ జిల్లాలో ఐదవ తరగతి నుంచి టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ సైనిక్ స్కూల్ పాఠశాలలో ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య నభ్యసించిన రామ్ చరణ్ ఇండియన్ మర్చంట్ నెవి ఉద్యోగం కోసం పరీక్ష రాసి ఉ త్తీర్ణత సాధించాడు.ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టులు పూర్తయ్యాయి. వచ్చే నెల మే 3 వ తేదీన జైపూర్ రాజస్థాన్ లోని ఇండియన్ మర్చంట్ నేవీ ట్రైనింగ్ సెంటర్ కు సర్టిఫికెట్ వెరిఫికేషన్, కౌన్సెలింగ్ కు వెళ్ళనున్నాడని రామ్ చరణ్ తల్లిదండ్రులు ఆంజనేయులు,శాంతకుమారి తెలిపారు. మా కుమారుడు రామ్ చరణ్ ఇండియన్ మర్చంట్ నేవి కి ఎంపిక కావడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు. పుల్కల్ మండలానికి చెందిన రామ్ చరణ్ ఇండియన్ మర్చంట్ నేవీకి ఎంపిక కావడం పట్ల సైనిక్ స్కూల్ పాఠశాల డైరెక్టర్ కల్నల్ రాజ్ దత్త, ప్రిన్సిపాల్ లింగయ్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. ఐఎంఎన్ సి టి సి కి ఎంపిక కావడంతో మండల కేంద్రంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా శ్రీ శేష సాయి మోక్ష మందిర వార్షికోత్సవం

**కళ్యాణోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు**

**అందరిని ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**వైభవంగా పల్లకి సేవ**




గజ్వేల్ ఏప్రిల్ 22 మనం న్యూస్ : గజ్వేల్ పట్టణంలోని లక్ష్మీప్రసన్న గారు కాలనీలో వెలసిన శ్రీ శేష సాయి మోక్ష మందిరం 14వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం నుండి ప్రారంభమైన ఈ వార్షికోత్సవ వేడుకలు బుధవారంతో ముగిసాయి. దీనిలో భాగంగా సోమవారం నాడు గణపతి పూజతో ప్రారంభించి దేవత ఆహ్వానము అగ్ని ప్రతిష్ట ఆరాధన మంత్రపుష్పము లక్ష్మీ గణపతి మోదుగ హోమాన్ని నిర్వహించడం జరిగింది. మంగళవారం నాడు దేవత పూజ మంత్రపుష్పం మంగళహారతి తో పాటు ప్రజలందరూ ఆరోగ్యరీత్యా బాగుండాలని శ్రీ ఆంజనేయ స్వామికి లక్ష నాగవల్లి దళార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం ఉదయం దేవత హోమము బలి పూర్ణాహుతి అలాగే సాయినాథ విగ్రహానికి క్షీరాభిషేకము దత్తాత్రేయ స్వామికి, మరకత లింగేశ్వర స్వామికి పంచామృత అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే మధ్యాహ్నం శ్రీ లక్ష్మీ నారాయణ ఉమామహేశ్వర స్వాములవార్ల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలకు పట్టణంలోని ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి భగవాన్ నామాన్ని ఆరాధించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మొత్తము పట్టణ ప్రముఖ పూజారి చాద నంద బాల శర్మతోపాటు అవినాష్ మిశ్రా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. బుధవారం రాత్రి శ్రీ సాయినాథ విగ్రహాన్ని పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముందు మహిళల కోలాటలతో పాటు పురుషుల నృత్యాలతో ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఆల యం నుండి ప్రారంభమైన ఈ పల్లకి సేవ గాంధీ చౌరస్తా, వివేకానంద చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా, తెలంగా ణ తల్లి విగ్రహం వద్ద నుండి ఇందిరాపార్కర్ వద్దకు వెళ్లి అక్కడి నుండి తిరిగి శేష సాయి మందిరం వరకు ఈ పల్లకి సేవ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య, ఎర్రం శ్రీనివాస్, ఎల్లు రామిరెడ్డి, ఎస్ వి సిల్క్ శ్రీనివాస్, భాస్కర్,సదానందం, ఉప్పల శ్రీనివాస్, గౌరిశెట్టి హరి తో పాటు తదితరులు పాల్గొన్నారు. ప్రతిరోజు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఎంతగానో అలరించాయి.




## ఎంపీపీఎస్ పాఠశాలలో ఫేర్వెల్ డే

నంగునూరు ఏప్రిల్ 22 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బీసీ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా హెచ్ఎం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న క్రమశిక్షణ విలువలు వారి భవిష్యత్తుకు పునాదులని పేర్కొన్నారు కొత్తదిశలోకి అడుగుపెడుతున్న విద్యార్థులు ఉన్నంత లక్ష్యంలతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకు రాగలరని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులకు సర్పంచ్ ప్రోత్సాహకం

రాయికోడ్ మండలం ఏప్రిల్ 22 : సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలపరిధిలోనిహస్నాబాద్ గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతు గారు ఎంఈఓ నర్సింలు గారు, జీ హెచ్ఎం శాంతయ్య గారు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లావణ్య గారుఉపాధ్యాయులు శ్రీనివస్గారూ పిల్డ్ అసిస్టెంట్ ముస్తఫా సి ఆర్ పి రాజు పాల్గొన్నారు. కూలీలతో మాట్లాడి వారి పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రభుత్వ పాఠశాలల్లో అందించే సౌకర్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కూలీలు మంచి స్పందన తెలిపారు.





## ధర్మాపూర్ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట

రాయికోడ్ మండలం మనం న్యూస్ ఏప్రిల్ 22 : సంగారెడ్డి జిల్లా రాయికోడు మండల పరిధిలోని దర్మపూర్ గ్రామ పాఠశాలలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఎంఈఓ జి. నర్సింలు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేత, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే. నగేష్ ,రాయికోడ్ ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ ,సర్పంచ్ రమాదేవి , పాండురంగ రెడ్డి, అంగన్వాడీ టీచర్ మంజుల , గ్రామ పెద్దలు శాంతయ్య, సి ఆర్. పి రాజు,పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. హాజరు శాతం ఎక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. గ్రామంలో తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ప్రతి చిన్నారి పాఠశాలకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో మంచి స్పందనను పొందింది.

# విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సేవలు

**నర్సాపూర్‌లో విద్యార్థుల ఆరోగ్యానికి ముందడుగు**

**అంబేద్కర్ కమిటీ సభ్యులు పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ పంపిణీ**



సిద్దిపేట రిపోర్టర్,ఏప్రిల్ 22 మనం న్యూస్ : సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ నర్సాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీ యుపిఎస్ నర్సాపూర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో 200 లీటర్ల సామర్థ్యం గల ఆధునిక వాటర్ ప్యూరిఫైయర్‌ను కమిటీ సభ్యులు పాఠశాలకు అందజేశారు.ఈ కార్యక్రమాని కి ఎంఈఓ రాజ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందానికి ప్యూరిఫైయర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉంటే విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా వారి విద్యాభ్యాసంపై కూడా మంచి ప్రభావం ఉంటుందని తెలిపారు.విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందించడం ద్వారా వారి ఆరోగ్య రక్షణకు తోడ్పడటం కమిటీ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాయన చంద్రం పాల్గొని కమిటీ సభ్యుల సేవాభావాన్ని కొనియాడా రు. కమిటీ అధ్యక్షుడు మోత్కూరు శివప్రసాద్ మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపడతామని అన్నారు. అలాగే సభ్యులు కోరే ఎల్లయ్య, బండారి నరసింహులు, బెల్ల రాములు, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల - కానుకుంట రహదారి పనులకు నిధుల మంజూరు చేయించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**హర్షం వ్యక్తం చేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు: చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల (మనం న్యూస్) ఏప్రిల్ 22 : గుమ్మడిదల మండలంలోని రహదారులు అభివృద్ధికి పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక కృషితో 7.20 కోట్ల మంజూరు అయ్యాయని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిమ్ముల గోవర్ధన్ రెడ్డి మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ గుమ్మడిదల నుండి కానుకుంట వరకు ఉన్న8.20 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయిస్తూ ఈ మేరకు రహదారులు భవనాలు శాఖ జీవో నెంబర్ 70 విడుదల చేసినట్లు గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని ఎమ్మెల్యే కృషి వల్ల నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ రహదారిలో ప్రయాణించడానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే నిధులు మంజూరు చేయించారని ఇదా ఈ రహదారి పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. నిధులు మంజూరి చేయించినందుకు ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గోవర్ధన్ రెడ్డి తెలిపారు.



## రాములు తండాలో భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్టాపన

### కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా : చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల ( మనం న్యూస్) ఏప్రిల్ 22 : మెదక్ జిల్లా శివంపేట మండలం నవాబుపేట గ్రామ పరిధిలోని రాములు తండాలో శ్రీ జగదాంబ సమేత శ్రీ సేవాలాల్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండుగ సాగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. తండాలో ఆధ్యాత్మిక వాతావరణం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ మహోత్సవంలో తాను పాల్గొనడం ఎంతో ఆనందాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక రెడ్డి, పురోహితులు ఆంజనేయ శర్మ, వర్తక సంఘ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి ఉత్సవాలకి సిజిఆర్‌కి ఆహ్వానం

గుమ్మడిదల (మనం న్యూస్) ఏప్రిల్ 22 : సర్వజీవులకు ప్రాణాధారమైన పవిత్ర గంగా నదిని దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహోన్నత తపస్వి శ్రీ శ్రీ శ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఉత్సవిద్వామదుగులో ఈనెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు అబిశెట్టి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథ మహర్షి చేసిన తపస్సు భారతీయ సంస్కృతికి గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఆహ్వానిస్తూ పత్రికను అందజేసినట్లు వారు తెలిపారు.



# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ

### ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం



జహీరాబాద్ ఏప్రిల్ 22 మనం న్యూస్: కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ నివేదికపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంప దెబ్బ లాంటిదని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ, హైకోర్టు తీర్పు ఇవ్వడంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలు, నిజ స్వరూపం బయట పడిందని ఆయన చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బుధవారం నాడు కోర్టు తీర్పు రావడాన్ని ఆయన స్వాగతం పలికారు. రాజకీయ కక్ష సాధింపుల కొరకు వ్యవస్థలను వాడుకోవడం సరైంది కాదని ఆయన హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విషప్రచారం చేసి, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కేసీఆర్, హరీష్ రావులపై కక్షతో లేనిపోనీ అవినీతిని వారికి అంటగట్టాలని ఘోష్ కమిషన్ పేరుతో రేవంత్ రెడ్డి చేసిందంతా రాజకీయ కుట్రలో భాగమేనని హైకోర్టు తీర్పుతో తేలిపోయిందని ఆయన గుర్తు చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో చిన్న చిన్న మరమ్మతులను చేస్తూ, సరిచేస్తూ రైతులకు నీళ్ళందించే విధంగా చర్యలు తీసుకోవాలి గాని ఇలా కాళేశ్వరం నిర్మాణంలో తప్పున్నదని చెబుతూ రెండున్నర సంవత్సరాలుగా చిన్న, చిన్న మరమ్మతులు చేయకుండా అలాగే వృధాగా పెట్టడం తప్పని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటి కైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విధంగా రాజకీయ కక్ష సాధింపులు, రాజకీయంగా దుష్ప్ర చారాలు మానేసి, తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు వెంటనే మరమ్మతులు చేసి, రైతులకు నీళ్లందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.



## డీపోలోనే ఆగిన 75 బస్సులు

### 12 బస్సులు నడిపినా ప్రయాణీలకు తప్పని కష్టాలు

జహిరాబాద్ ఏప్రిల్ 22 మనం న్యూస్: జహీరాబాద్ ఆర్టీసీ డీపోలో బుధవారంనాడు ఆ సంస్థ కార్మికుల సమ్మె కారణంగా ప్రయాణీకులకు పడరాని పాట్లు గురికావలసి వచ్చింది. తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపును పురస్కరించుకుని వారు నిర్వహించిన సమ్మె కార ణంగా ప్రయాణీకులు ప్రయివేటు వాహనాల్లో వెళ్లి, తమ అవసరాలను తీర్చుకున్నారు. కాగా స్థానిక డీపో మేనేజర్ టి స్వామి పోలీసు ఎస్కార్టుతో ప్రత్యామ్నాయంగా 12 బస్సులు నడిపినా ప్రయాణీకుల అవసరాలు తీర్చలేక పోయింది. చాలామటుకు అనేక మంది ప్రయాణికులు ఆటో రిక్షాల్లో వెళ్ళడం కనిపించింది.

# కాళేశ్వరం కేసులో న్యాయం గెలిచింది

### పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పుకు హర్షం

### బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలరు నామ రవి కిరణ్ గుప్తా



జహిరాబాద్ ఏప్రిల్ 22 మనం న్యూస్: కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పును ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలరు నామరవి కిరణ్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. కమిషన్ విచారణలో ప్రాథమిక న్యాయ నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన బలం లేదని తేలిందన్నారు. ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలక పరిణామమని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావులపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషను లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని విమర్శించారు. అయితే న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కక్షపూరితంగా వ్యవహరించాయని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని, గత్యంతరం లేక ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్ పై చేసిన ఆరోపణలు నిరాధారమని ఈ తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఈ తీర్పుతో కనువిప్పు ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విశ్వాసానికి ఈ హైకోర్టు తీర్పు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## ఆదర్శనగర్ యువకుడు అదృశ్యం



జహిరాబాద్ ఏప్రిల్ 22 మనం న్యూస్:జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన ఒక యువకుడు అదృశ్యమైనట్లు స్థానిక ఎస్ఐ కె వినయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలా అదృశ్యమైన యువకుణ్ణి ఆదర్శ కాలనీలో నివాసం ఉంటున్న గొల్ల రాచన్న తనయుడైన గొల్ల నరసింహా తమ్ముడు గొల్ల వెంకటేష్ (28) అని ఎస్ఐ తెలిపారు. నర్సింహా ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతని తమ్ముడయిన గొల్ల వెంకటేష్ అదృశ్యమైనట్లు, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, ఈనెల 21వ తేదిన రాత్రి ,అందజ 11 గంటలకు ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా వెళ్లిపోయాడని, ఇప్పటికి ఇంటికి తిరిగి రాలేదని, ఫిర్యాది తన తమ్ముడి గురించి బంధువుల వద్ద, స్నేహితుల వద్ద తెలిసిన వారి వద్ద అన్ని చోట్ల వెతికినా ఎక్కడా కూడా ఆచూకీ తెలియలేదని, ఎస్ఐ కె వినయ్ కుమార్ పేర్కొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం

జహిరాబాద్ ఏప్రిల్ 22 మనం న్యూస్: కర్ణాటక రాష్ట్రం జిల్లా కేంద్రమైన బీదర్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాలులో జరిగిన వజ్రమణి, అబ్రహంల కుమారుని వివాహ వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం పాల్గొని, నూతన వదు, వరులను ఆశీర్వదించి, శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకల్లో బి.సామెల్, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**సమ్మె పరిష్కారానికి తక్షణమే ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్**

జహీరాబాద్ ఏప్రిల్ 22 మనం న్యూస్: గత కొన్ని సంవత్సరాలు గా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చించి, తక్షణమే పరిష్కరించి సమ్మెను విరమింప చేసే ఆలోచన చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండు చేశారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆయన కోరారు. బుధవారంనాడు జహీరాబాద్ డిపోలో జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి, ప్రదర్శ నిర్వహించి, బైఠాయించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవు తున్నారని ఆర్టీసీలో గత పది సంవత్సరాల కింద ఉన్న వేతనాలు తీసుకుంటున్నారని, 2021-2025 వేతన సవరణ చేయకపోవడం వల్ల ఆర్థికంగా అతలాకుతలం అవుతున్నారని, ఉద్యోగ భద్రత ఊసే లేకుండా పోయిందని ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చర్చలు జరిపి పరిష్కరించాలని డిమాండు చేశారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ప్రధానమైన మహాలక్ష్మి స్కీమును ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆర్టీసీ కార్మికుల భుజాల మీద వేసుకొని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని ఆర్టీసీ కార్మికుల వల్లనే ప్రభుత్వం ఏర్పడిందన్న ముఖ్యమంత్రి ఎందుకు వారిని రోడ్లమీద వేసి ఇబ్బందికి గురి చేస్తున్నారని ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికులు మా బ్రాండ్ అంబాసిడర్ లు అన్న ముఖ్యమంత్రి వారి కార్మికుల సమస్యలపై ఎందుకు నోరు మీద పడడం లేదు తెలపాలని ప్రశ్నించారు. విపరీతంగా ఎలక్ట్రికల్ బస్సులు వచ్చి కార్మికుల ఉద్యోగ భద్రతకే ముప్పు వాటిల్లిందని ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీలోని ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండు చేశారు. కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాల వల్ల కార్మిక సంఘాలు ఏర్పడ్డాయని ప్రభుత్వం నేటి వరకు ఇచ్చిన హామీ మేరకు కార్మిక సంఘాల అనుమతిని ఎందుకు ఇవ్వడం లేదు తెలపాలని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణకై జరుగుతున్నటువంటి ఈ సమ్మెలో ప్రజా రవాణా ప్రజల కోసం ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి ప్రజా అవసరాలు తీరే విధంగా చొరవజేపాలని తెలిపారు. మహాలక్ష్మి పథకం వల్ల కార్మికులకు తీవ్రమైన పని భారం పెరిగిన రోజుకు 60 లక్షల ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చుతున్న ఆర్టీసీ కార్మికుల పరిస్థితి పెనం మీద నుండి కోయిల పడ్డట్టు అయిందని వాపోయారు. తక్షణమే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె నివారణకు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, సిఐటియు కార్మిక సంఘాల నాయకులు నరేష్ ,మహేశ్వర్, మహేష్, రాజశేఖర్, సాయి గౌడ్, భార్గవ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు




ఝరాసంగం. ఏప్రిల్. 22.మనం. న్యూస్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి సుచనలతో జిల్లా న్యాయ సేవ్వధికార సంస్థ, కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు సంగారెడ్డి జిల్లా లోని ఝరాసంగం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు న్యాయ అవగహనపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవ్వధికార సంస్థ, కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా కల్పించాలని సూచించారు. ముఖ్యంగా బాల్యవివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి అని అన్నారు. పొక్సో యాక్ట్ (ఫొజుూ ూాళ్) ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠినమైన శిక్షలు విధించబడుతున్నాయని వివరించారు. డొమెస్టిక్ వైలెన్స్ యాక్ట్ ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని తెలిపారు. ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాలు వంటి సమస్యల నుండి మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా మహిళలు భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, వృద్ధుల సంరక్షణ బాధ్యత పిల్లలదే అని అన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని, అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు, న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో జిల్లాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు మండల కేంద్రాలలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయలను సంప్రదించగలరు. న్యాయ సేవాధికార సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 15100 నందు కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి సౌజన్య గారు, పి.క్రాంతి కుమార్ గారు, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, మండల ప్రజా పరిషత్ అధికారి, బాలల సంరక్షణ అధికారి, అంగన్వాడి మరియు ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు చెల్లించాలి

**మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన సిపిఐ నాయకులు**



జహీరాబాద్ ఏప్రిల్ 22 మనం న్యూస్ : జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో పారిశుధ్య, నీటి సరఫరా (వాటర్ సప్లై) కార్మికులకు రావలసిన 13 నెలల పిఎఫ్, ఈఎస్ఐ, డబ్బులు చెల్లించాలని కోరుతూ, స్థానిక మున్సిపల్ కమిషనరు జైత్రాం నాయక్ కు జహీరాబాద్ డివిజన్ సిపిఐ పార్టీ కార్యదర్శి కె నర్సిములు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. కార్మికులకు యూనిఫాం, సభ్యులు, కొబ్బరి, మంచి నూనెలు, చెప్పుల జతలు తక్షణమే ఇవ్వాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ జయత్రామ్ నాయక్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె నర్సిములు మాట్లాడుతూ ప్రతి నెల కార్మికుల యొక్క వేతనం నుండి కటింగ్ చేస్తున్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను అట్టి సమస్యలకు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో విధులు బహిష్కరించి, సమ్మెలకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. పర్మినెంట్ కార్మికులకు ఇచ్చే విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా యూనిఫాం, సబ్బులు నూనెలు, చెప్పుల జతలు కూడా ఇవ్వాలని, కార్మికుల నుండి ప్రతినెల వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ కటింగ్ చేస్తున్నా ఆ యొక్క సంస్థలకు చెల్లించకపోవడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని ఆయన డిమాండు చేశారు. కార్మికులు విధులు నిర్వహిస్తున్న సందర్భం లో కానీ ఇంటి దగ్గర కానీ ప్రమాదాలు సంభవించినప్పుడు ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్లలేని దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు. కార్మికుల డబ్బులు పిఎఫ్, ఈఎస్ఐ సంస్థలకు చెల్లించనప్పుడు కార్మికులు ప్రమాదాలకు గురై హాస్పిటల్ కు వెళ్లినప్పుడు అక్కడున్న ఈఎస్ఐ ఆసుపత్రికి వెళితే మీ యొక్క డబ్బులు ఈ యొక్క సంస్థలకు చెల్లించలేదు కాబట్టి మీకు చికిత్స చేయమని చెప్పడం జరుగుతుందని తెలిపారు. అట్టి సమయంలో కార్మికులు ప్రైవేటు హాస్పిటల్లోకి వెళ్లి, చికిత్స చేయించుకోవడం జరుగుతోందని ఆయన గుర్తు చేశారు. అట్టి చికిత్సకు మూడు లక్షలు, నాలుగు లక్షల వరకు పెద్ద ప్రమాదాలు అయితే ఐదా ఆరు లక్షల వరకు ఖర్చులు అవుతున్నాయని చాలీచాలని జీతంలో ఆ యొక్క కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నా కార్మికుల కార్మికులకు పెద్ద ప్రమాదాలు సంభవించినప్పుడు వారి యొక్క కుటుంబాలు అప్పుల పాలు అవుతున్నాయని ఆయన గుర్తు చేశారు. అందుకని వెంటనే ఆ యొక్క పిఎఫ్, ఈఎస్ఐ కి సంబంధించిన డబ్బులు అట్టి సంస్థలకు చెల్లించాలని లేనిపక్షంలో విధులు బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులకు సబ్బులు, నూనెలు, యూనిఫాం, చెప్పుల జతలు ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు. లేనిపక్షంలో విధులు బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రాజు, బరూర్ పరదేశి రాజు, కుమార్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య నివారణకు బాబానగర్ కు మార్చిన వారంతపు సంత



జహీరాబాద్ ఏప్రిల్ 22 మనం న్యూస్: ప్రమాదాలను నివారించేందుకు పెద్దపీటవేసి, స్థానిక 6వ వార్డు కౌన్సిలర్ జానాభాయి ప్రతినిధి నరేష్ గౌడ్ దగ్గరుండి నూతన సంత కోసం అన్ని ఏర్పాట్లు చెయ్యడం అభినందనీ యమని అన్నారు. సంత కోసం కావాల్సిన ఏర్పాట్లను పురపాలక సంఘం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఛైర్మన్ మొహమ్మద్ యూనుస్ తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని రంజోల్ గ్రామ వార్డులో భాగమైన 65వ నెంబరు జాతీయ రహదారికి ఒకవైపు కొనసాగే వారంతపు సంతను మార్చుతూ బాబా నగర్ వెళ్లే రోడ్డు ఇరువైపుల ఏర్పాటు చేసిన (షిఫ్టింగ్) సంతను స్థానిక కౌన్సిలరు ప్రతినిధి నరేష్ గౌడ్, రూరల్ ఎస్ఐ ఎం కాశినాథ్ లతో కలిసి మున్సిపల్ ఛైర్మన్ మొహమ్మద్ యూనుస్ రిబ్బన్ కత్తరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రంజోల్ ప్రధాన రహదారిపై కొనసాగుతున్న వారాంతపు సంతను బాబా నగర్ రోడ్డు వైపుకి మార్చడం జరిగింది. గుంతల మయంగా ఉన్న రహదారిని మట్టి, చిప్స్ వేసి చదును చేయడం జరిగింది. సహకరించిన జహీరాబాద్ రూరల్ ఎస్సై కాశీనాథ్, యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో చైర్మన్ యూనుస్, కౌన్సిలర్ జనాబాయి, నాయకులు వైద్యనాథ్, రాజు, సర్దార్, బాబు, ఆసిఫ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.